పాఠశాల గుణాత్మక విద్యాభివృద్ధికి ప్రయోగ క్షేత్రభావనపై

విద్యా శిక్షణా సంస్థల శిక్షణా కరదీపిక

ప్రాంతీయ విద్యా శిక్షణా సంస్థ, మైసూరు

మార్చి 2008

ముందుమాట

మనిషి ఎదుగుదలకు దోహదపడే శాస్త్రమే 'విద్య'. చక్కటి శిక్షణపొందిన ఉపాధ్యాయుడే తనకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించగలడు. తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలడు. చక్కటి ఉపాధ్యాయుణ్ణి తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయ శిక్షణా సంస్థలదే. నియత, అనియత మరియు వయోజన విద్యా రంగాలలో పనిచేస్తున్న సిబ్బందికి విద్యాసంబంధమైన వనరుల సహకారమును అందించడానికే జిల్లా విద్యా శిక్షణా సంస్థలు ఏర్పాటు చేస్తున్నట్లుగా 1986 జాతీయ విద్యా విధానం అభిప్రాయపడింది. సార్వత్రిక విద్యాసాధనకు అవసరమైన మార్గదర్శకాలను, సూచనలను జిల్లా విద్యాబోర్డు, ప్రణాళికా కర్తలు, పాలనాధికారులకు అందించడం డైట్ (డి.ఐ.ఇ.టి.) లక్ష్యాలలో ఒకటి. వినూత్న కార్యక్రమాలను అమలుపరచడం, విద్యారంగంలో పరిశోధనలు నిర్వహించే ప్రయోగక్షేత్రమే డైట్.

వినూత్న కార్యక్రమాలు, ప్రయోగాత్మక ఆలోచనలు ఏమేరకు ఉపయుక్తంగా ఉంటాయో పరీక్షించుటకు " ప్రయోగక్షేత్రము" (Lab area) అమలులోకి వచ్చింది. ఎలిమెంటరీ విద్యానాణ్యతను పెంచేక్రమంలో క్షేత్రపరిశోధనలు, చార్యత్మక పరిశోధనలు, మూల్యాంకనా అధ్యయనాలు చేయుటకు దోహదపడేదే "ప్రయోగక్షేత్రము".

రీజినల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, మైసూరు వారు యస్.సి.ఇ.ఆర్.టి. మరియు డైట్ (డి.ఐ.ఇ.టి.)ల సహకారంతో అక్టోబర్ 15 నుండి 18వ తేదీ వరకు, ఫిబ్రవరి 4 నుండి 7వ తేదీ వరకు నిర్వహించిన 4 రోజుల కార్యశాలలో పాల్గొన్నవారి కృషి ఫలితమే ఈ మాడ్యూల్. ఇందులో ప్రయోగక్షేత్రానికి సంబంధించిన 11 మౌళిక అంశాలు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా

- ప్రయోగక్షేత్ర భావన
- ప్రయోగక్షేత్ర ఎన్నికకు సూచనలు
- ప్రయోగక్షేత్ర కార్యక్రమాలు
- ప్రయోగక్షేత్ర కార్యక్రమాలు నిర్వహించడానికి పద్ధతులు, వ్యూహాలు
- ప్రయోగక్షేత్ర నిర్వహణకవసరమైన ఫార్మాట్స్ మొదలగునవి ఉన్నాయి.

ప్రయోగక్షేత్రంలో నిర్వహించవలసిన కార్యక్రమాలకు సంబంధించిన అంతరదృష్టిని డైట్‌లకు అందించడానికి ఈ మాడ్యూల్ దోహదపడుతుంది. ప్రయోగక్షేత్ర కార్యక్రమాల అమలులో 'డైట్' లు క్రియాశీలకంగా పనిచేయుటకు ఈ పుస్తకం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాము. ఈ మాడ్యూల్‌ను మరింత సమగ్రంగా రూపొందించుటకు విద్యావేత్తలు, అధ్యాపకులు తదితరులనుండి సూచనలు కోరుతున్నాము.

విషయసూచిక

వ. నం.	విషయం	పుట నెం.
1	నేపథ్యం	1
2	ప్రయోగ క్షేత్రము - భావన	3
3	ప్రయోగ క్షేత్ర ఆవశ్యకత	8
4	ప్రయోగ క్షేత్ర ఎంపికలో పరిగణాంశాలు	11
5	ప్రయోగ క్షేత్ర పరిధిలోని కార్యక్రమాలు	13
6	ప్రయోగ క్షేత్రములో పరిశోధనా పద్ధతులు	18
7	అధ్యయన - సమాచార సేకరణ సాధనాలు	23
8	నమూనా పత్రాలు	30
9	నివేదిక సమర్పణ	36
10	అమలుపర్చుటకు వీలైన కార్యక్రమాలు	40
11	ప్రయోగ క్షేత్ర కార్యక్రమాలను పరిష్టపర్చడానికి సూచనలు	43
12	కార్యాచరణ ప్రణాళికలు	46
13	సంప్రదించిన గ్రంధములు	69
14	పాల్గొనినవారు	70

Back Drop

నేపధ్యం :-

స్వాతంత్ర్య భారత దేశంలో మొదటి సారిగా 1968 లో జాతీయ విద్యా విధానము ప్రవేశ పెట్టబడింది. అయితే దాని లక్ష్యాలు పూర్తిగా సాధించబడటంలో ప్రధాన సమస్యలైన విద్యపై సదవగాహన, పాఠశాలల అందుబాటు, నూరుశాతం నిలకడ, మరియు గుణాత్మకతలు సమస్యలుగానే మిగిలి ఉన్నాయి. పరిస్థితిని సమీక్షించడం ద్వారా వాటి తీవ్రత కొంత తగ్గినప్పటికి నూతన జాతీయ విద్యా విధానమును

రూపొందించవలసిన ఆవస్యకత ఏర్పడింది. 1986 లో ఈ నూతన విద్యా విధానము ప్రవేశపెట్టారు. దీనిలో ఉపాధ్యాయ విద్యకు అత్యంత ప్రాధాన్యత యిచ్చారు. ఉపాధ్యాయ విద్య ఒక నిరంతర ప్రక్రియ గాను వృత్తి పూర్వ మరియు వృత్యంత విద్యలు వేరు వేరు కాదు అనేది గుర్తించబడింది. ఉపాధ్యయ విధ్యలో సమగ్రమైన మార్పులు తీసుకోని రావడానికి సిఫారసులు చేయబడ్డాయి.

1987 లో ఉపాధ్యయ విద్యా సంస్కరణలను ప్రారంబించారు. ఇందులో భాగముగా జిల్లా స్థాయిలో ఒక మహోన్నతమైన విద్యా శిక్షణా సంస్థను స్థాపించడానికి నిర్ణయించబడి అప్పటికున్న ఉపాధ్యాయ శిక్షణా సంస్థల స్థాయిని పెంచి 7 బ్రాంచిలతో సమగ్రమైన జిల్లా విద్యా శిక్షణా సంస్థను ప్రతి జిల్లాలో జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయడం జరిగింది ఈ క్రింది లక్ష్యాలతో..

1. వృత్తి పూర్వ వృత్యంతర శిక్షణలను ప్రాధమిక ప్రాధమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు యివ్వటం, అనియత విద్య మరియు యయోజన విద్యకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం

2. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులందరికి విద్యా విషయక మరియు వనరుల సహాయ సహకారాలనందించడం. అనియత విద్య మరియు వయోజన విద్యా సంస్థలకు, క్షేత్రపర్యవేక్షకులకు అవసరమైన విద్యా విషయక వనరులనందచేయడం.

3. బోధనా భ్యసన సామాగ్రిని తయారు చేయుటలో, మూల్యాంకన సాధన సామాగ్రిని రూపొందించుటలోను, సేవలను విస్తృత పరచడం లోను సహాయ కారిగా ఉపాధ్యాయులకు చేయుతనివ్వటం.

4. పరిశోధనలు, పర్యవేక్షణ వ్యక్తిగత అధ్యయనములు, ప్రయోగక్షేత్ర కార్యకలాపాలు చేపట్టడం. ప్రయోగాత్మకంగా వినూత్నకార్యక్రమాలను నిర్వహించటం.

పైన ఉదహరించినట్లు పరిశోధనా కేంద్రంగాను, వినూత్నకార్యక్రమాల ఆవిష్కరణ కేంద్రంగాను, ప్రయోగాత్మక ప్రయోగశాలగాను జిల్లా విద్యా శిక్షణా సంస్థ విలసిల్లాలి. జిల్లాలో విద్యా సంబంధమైన ప్రణాళికలను రూపొందిచుటలోను, విధాన నిర్ణయాల నిర్ధారణకు తగిన సూచన్లు, సహాయ సహకారాలను అందించుటలోను, సార్వత్రిక విద్యా సాధనలోను, సంపూర్ణ అక్షరాస్యతా సాధనలోను, జిల్లా బోర్డుకు చేయుతనివ్వాలి. ఇందుకు గాను డైట్ సమీపంలోఒకటి రెండు విద్యా విషయకంగా వెనుకబడిన ప్రాంతాలను ఎంపిక చేసి అక్కడ పరిశోధనలు, పరిశీలనలు, ప్రయోగాలు జరిపి ఫలితాలను బట్టి అవసరమైన మార్పులను సూచించవలసి వుంది. ఇట్టి ప్రాంతాలను ప్రయోగక్షేత్రాలు అంటారు.

ప్రయోగక్షేత్రము - భావన

వై.వి. చలం
సీనియర్ లెక్చరర్
డైట్- దూబచర్ల

పరిచయము:-

విద్యారంగము అనేక విషయములతో, సమస్యలతో కూడి యున్నది. అందులో ముఖ్యముగా విద్యావిషయక రంగము, పరిపాలన విషయక రంగములు ముఖ్యమైనవి. విద్యా విషయక రంగము అనేక సమస్యలతో కూడి ఉండును. ఆసమస్యలు ఉపాధ్యాయ పరమైనవి గాను, తరగతి పరమైనవి గాను, విద్యార్థి పరమైనవి గాను ఉండును. ఆసమస్యకకు పరిష్కారము కనుగొన వలసిన బాధ్యత ఆరంగములో పని చేయుచున్న వారిపై ఉండును. సమస్యలు ప్రదేశములను బట్టి, అచ్చట గల ప్రాదాన్యతలను బట్టి మారుచుండును.

ఒక విద్యాసంస్థలో గల సమస్యలను పరిష్కరించే భాద్యత అక్కడ పనిచేయుచున్న ఉపాధ్యాయుల, మరియు విద్యావ్యవస్థతో ముడిపడి ఉన్న సిబ్బంది, సేవా సంస్థలపై ఉండును. సమస్యలను పరిష్కరించు మరియు క్రొత్త అంశములను చొప్పించుట క్రొత్త విషయాలను అమలు పర్చడం, క్రొత్త విషయాలను ఆవిష్కరించడము విద్యా వ్యవస్థలోని ఒక అంశము. అంశములను విస్తృతంగా అమలు పరిచే ముందు, ఒక ఎన్నుకొన్న క్షేత్రములో ఈ అంశములను విశ్లేషించి, పరిశోధనచేసి అమలు పరిచి వాటి ఫలితాలను పరిశీలించి వాటిని విస్తృతముగా

అమలు పరచాలి. ఇట్లు ఎన్నుకొన్న చిన్న ప్రయోగ క్షేత్రమునే **'Lab Area'** లేక "ప్రయోగ క్షేత్రము" అనవచ్చును.

ఈ ప్రయోగ క్షేత్రములు పై విషయములనే గాక,

పరిశోధన **(Reserach),**పరిశీలన **(Observation),**ప్రయోగాత్మక నిర్వాహణ **(Experimentation),**ముల్యాంకనము**(Evaluation)** కార్యాత్మక పరిశోధన **(Action Research)** మొదలగు అంశములపై కూడ నిర్ణయాత్మక పరిశీల జరుపుటకు అనుకూలముగా పరిశీలనల ద్యారా వచ్చిన ఫలితాలను అమలు చేయుట ద్యారా నైపుణ్యతతో కూడిన ప్రాధమిక విద్యను అందించుటకువీలగును. ప్రాధమిక విద్యలో ఈ రకమైన పరిశోధనలను చేపట్టుటలో జిల్లా విద్యా శిక్షణా సంస్థల**(DIETs)** పాత్రగణననీయమైనది. జిల్లా విద్యాశిక్షణా సంస్థలో గల వివిధ శాఖలు ఈ అంశములపై పరిశోధనలు చేసి వాటి ఫలితాలను తమ జిల్లాలోను మరియు రాష్ట్ర స్థాయిలోను అమలు పర్చుటకు అవకాశము కలదు.' డైట్స్' తమ పరిశోధనలకై ఎన్నుకొను' ప్రయోగ క్షేత్రములు వారికి సంస్థకు దగ్గర గాను మరియు ఎంచుకొన్నవివిధ అంశములపై పరిశోధన చేయుటకు అనువుగాను ఉండవలెను.

ప్రయోగక్షేత్రము వివిధ నిర్వచనములుః-

ప్రయోగక్షేత్రము అనగా పైన చెప్పిన భావననే గాక క్రింద తెలియ చెప్పిన భావనలు కూడా వస్తాయి.

1. విద్యారంగములో వచ్చు నూతన అం శములపై ప్రయోగాత్మక పరిశీలనలు చేయుటకై 'డైట్స్' కు అం దుబాటులో గల ప్రదేశము.

2. ఉపాధ్యాయ శిక్షణకుడు(Teacher Educator) తన వృత్తిపరమైన అర్హతలను పెంపొదించుటకై జరుపుకోను పరిశోధనలకు అనువుగా ఉండు ప్రదేశము.

3. దైనందిన విద్యా విషయక సమస్యలను పరిశీలించుటకై ఏర్పర్చుకొన్న పాఠశాలల ను కలిగియుండు ప్రదేశము.

4. విద్యారంగమునకు సంబంధించిన మూల్యాంకనము, పరిశోధన, చిట్టిపరిశోధన, కార్యాత్మక పరిశోధన నూతన పాఠ్యప్రణాళిక అమలు, మొదలగు అంశములను పై పరిశీలన చేయుటకు వీలగు ప్రదేశము.

5. క్రొత్త దృక్పథములను అమలు పర్చుటకు ముందుగా వాటిని పరిశీలించి, అవిఎంతవరకు అమలు పర్చుటకు అవకాశముండునో శోధించు ప్రదేశం.

6. ప్రయోగక్షేత్రము అనగా ముఖ్యంగా ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి సమస్యలను, సాంఘిక విద్యా విషయక సంబంధిత విషయములలో తన అనుభవమును పరిగణనలో తీసుకొని వాటిని పరిశోధనకై ఎం చుకొన్న స్థలము.

పై అం శములను పరిశీలిస్తే ' ప్రయోగక్షేత్రము ' ఈ క్రింది అంశములను కలిగియుండాలని తెలుస్తుంది.

1. ఒక నిర్ణీతమైన ప్రదేశము- డైట్స్ నకు అనుకులంగా, దగ్గరలో గల ప్రదేశము.

2. కొన్ని పాఠశాలల సముదాయము

3. ప్రయోగములు, పరిశోధనలు, మూల్యాంకనములు నిర్వహించుతకు వీలుగా గలది.

4. రాకపోకలకు సౌఖర్యవంతముగా కలది.

5. సమస్యలను ప్రభావితము చేయగల్గినది.

6. ప్రజలు, సేవా సంస్థలు మొదలగునవి విద్యారంగ అభివృద్ధికై చేయుతనిచ్చు ప్రదేశము.

ప్రయోగక్షేత్రము యొక్క లక్షణములుః-

1.ప్రయోగక్షేత్రము విద్యాశిక్షణా సంస్థకు వీలైనంత దగ్గరలో అన్ని అంశములను దృష్టిలో ఉంచుకొని ఎన్నుకొన్న ప్రదేశము.

2. ఆ ప్రదేశములో విద్యాఅంశమునకు సంబంధించి అన్ని రకాల సంస్థలు అనగా నియత పాఠశాలలు, అనియత పాఠశాలలను కల్గి ఉన్న ప్రదేశము.

3. క్షేత్ర స్థాయి పరిశోధనలు, పరిశీలనలు జరుపుకోనుటకు అనువుగా కలది.

4. ప్రయోగక్షేత్రము లో గల అధికారులు, అనధికారులు విద్యా సమస్యలపై సరియైన అవగాహన కల్గియుండుటక.

5. సమస్యలకు సరియైన రీతిలో ప్రతిస్పందనలు కల్గియుండునది.

6. ప్రయోగక్షేత్రము లో గల ప్రజలు సేవాభావము, సరియైన దృష్టిని కల్గి ఉండట.

7. పాల్గోను వారు సరియైన నిర్ణయాలు,భావములను స్వేచ్ఛగా చెప్పగలిగే స్వభావము కల్గినరుండు ప్రదేశము.

8. కుల, వర్గ ,మత, రాజకీయ ప్రేరణలు లేని ప్రదేశమై ఉండాలి.

9. ఫలితాలను అమలు పర్చుటలో లేదా ఆమోదించడంలో పక్షపాతరహితముగా వ్యవహరించేందుకు అనువుగాకలది.

10. పరిశీలనకై వచ్చిన విద్యా వేత్తలను అధికారులను సంపూర్ణ సహాయసహకారములు అందించే ప్రదేశమై ఉండాలి.

11. విద్యార్థుల సహకారం, సమాజ సహకారం, బృందప్రొత్సాహము కలసిన దానినే ప్రయోగ క్షేత్రముగా ఉండాలి

12. డబ్బు ప్రధానముకాక, ప్రయోగములు అమలుపరచుటకు ప్రధానమైనదిగా ఉండాలి. ఇది ప్రతి ఉపాధ్యాయుడి సాంఘిక బాధ్యత వహించినదై వుండాలి.

ప్రయోగక్షేత్ర ఆవశ్యకత

ఎన్. రఘు కుమార్
సినియర్ లేక్చరర్
డైట్- గుంటూరు

ప్రపంచంలో ఉన్న అనేక వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఒకటి. అయితే మిగిలిన వృత్తుల అన్నిటి కంటే ఉపాధ్యాయ వృత్తి కి మాత్రమే ఒక ప్రత్యేకస్థానం ఉంది. ఎందుకంటే సమాజాభివృద్ధిని ప్రగతిని రూపొందించి, నిర్దేశించే ప్రగతిశీలక శక్తి ఉపాధ్యాయుడు. జాతిని ప్రగతిశీలక శక్తిగా రూపొం దించడానికి కేంద్రబిందువుగా ఉండటమే కాకుండా సమాజం మార్పు కొరకు చొరవను, నైపుణ్యాలను ప్రదర్శించే లక్షణాలు కలిగిన వ్యక్తి ఉపాధ్యాయుడు.

సమాజం కోరుకునేవి, సమాజానికి అవసరమైన విధంగా విద్యారంగంలో నూతన పోకడలను, నూతన అభివృద్ధిని పొందు పరచే వాడు ఉపాధ్యాయ శిక్షకుడు. ఉపాధ్యాయశిక్షకునికి ఉన్న ఆలోచనను అభిప్రాయాన్ని, అనుభవాన్ని నుతన లక్ష్యాలను రూపొందించి అమలు పరచడానికి, ప్రయోగపుర్వకంగా రుజువు చేయటానికి ప్రయోగక్షేత్రం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ క్షేత్రంలో జరిపిన ప్రయోగాలు ప్రయోగఫలితాలు, ఇతరులకు తెలియ చెప్పటానికి, దాని ఉపయోగాలు అందరికి తెలియపర్చటానికి 'ప్రయోగక్షేత్రం ఎంతైనా' అవసరం.

స్వాతం త్రానంతరం విద్యాభివృద్ధికి, పిల్లలందరిని బడిలోనికి తీసికొని రావాలనే లక్ష్యంతో 'అందరికీ విద్య' లో భాగంగా మన ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తుంది. వాటిలో మద్యహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణి, ఆహ్లాదకరమైన అభ్యసన, రేడియో, టి.వి పాఠాలు, క్లిప్, క్లాప్స్, ప్రత్నామ్యాయ పాఠశాలలు, జాతీయ బాలికల విద్యా పథకం **(NPEGEL)** కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయ పథకం. మొ. వాటిని అమలు పరుస్తున్నాం. పై పథకాల అమలుతీరు, వాటి ఫలితాలను మరియు లోటుపాట్లు తెల్సుకోవాలంటే క్షేత్రస్థాయిలో ప్రయోగాలు పరిశోధనలు జరగటానికి 'లాబ్ ఏరియా' అవసరం.

అంతేకాదు, క్షేత్రస్థాయిలో పథకాలను అమలు పర్చేటప్పుడు ఉండే సమస్యలు, వాటి పరిష్కారాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేధికల రూపంలో ఇవ్వటానికి ప్రయోగక్షేత్రం ఎంతగానో దోహదం చేస్తాయి. క్షేత్రస్థాయిలో డైట్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని అమలు పరుస్తారు. అంతేగాక కనుగొనుటానికి ఉపాధ్యయునికి తగిన విద్యాపరమైన సలహలు, సహయాన్ని అందించడానికి "లాబ్ ఏరియా" అవసరం.

గ్రామీణ ప్రాంతలలో ఉండే ముడాచారాలను, అనాచారాలను తొలగించడానికి, వారి అనుమానాలు నివృత్తి చేయటానికి, బడిమానివేసిన పిల్లలను బడిలోనికి, తీసి కురావడానికి, మందబుద్దులు, తెలివిగల విధ్యార్దులకు తగిన ప్రోత్సాహన్నిచ్చి, వారి సమస్యలు అధికమించడానికి తగిన సలహలు యివ్వటానికి ప్రయోగక్షేతాలు ఎంతగానో ఉపయోగపడ్తాయి.

క్షేత్రస్థాయిలో ఉండేసమస్యలపై స్పందించి వాటికి తగు పరిష్కార మార్గాలను అన్వేషించి చిట్టి పరిశోధన ద్వారా వాటిని పరిష్కరించవచ్చు. ఉపాధ్యాయులకు తగిన శిక్షణను డైట్ అధ్యాపకులు ద్వారా శిక్షణా ను యిప్పించాలి. ఈ క్రింద ఇవ్వబడ్డ కొన్ని సమస్యలపై ' ప్రయోగక్షేత్రాలలో' చిట్టి పరిశోధనలు నిర్వహించవచ్చు.

1. 'రెండవ తరగతి విద్యార్థులలో ఉచ్చారణా దోషాలు' - వాటి నివారణ
2. మూడవ తరగతి విద్యార్థులలో పాఠ్యపుస్తకాలు ధారాళంగా చదవలేక పోవటం.
3. పాఠశాలలోని కొంత మంది విద్యార్థులు తరగతులుగా బడి మానివేయడం
4. మధ్యాహ్న భోజనం పధకంలో ఎక్కువ మంది తినక పోవడం - కారణాలు- పరిశీలన
5. పాఠశాల మరుగు దొడ్లు సక్రమంగా వినియోగించులేక పోవటం- వాటి పరిష్కార మార్గం.
6. పాఠశాల నిధులను సమర్థవంతంగా వినియోగించడం
7. పాఠశాల గ్రంధాలయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం

Criteria for selection of lab area:-

ప్రయోగక్షేత్రము ను ఎంపిక చేయడంలోపరిగణణాంశాలు.

1. ప్రయోగక్షేత్రం వీలైనంతవరకు డైట్ కు అత్యంత సమీపము లో ఉండటం మంచిది. అంటే డైట్ ఉన్న మండలం అయితే మరీ మంచిది. కాని ప్రయోగక్షేత్రంగా ఎంపిక చేయడానికి పరిగణించే అం శాలన్ని ఆ మండలం లో ఉంటాయని చెప్పలేము. అన్నీ అంశాలు సమగ్రంగా పరిగణించాల్సి వచ్చినప్పుడు మండల పరిది సరిపోదు. అంటే ఏ ఒక్క మండలం తీసుకున్నా అందులో అన్ని అంశాలు ఉండకపోవచ్చు.

ఉదాః- గిరిజన జనాభా

అందువల్ల పరిగణించాల్సిన అంశాలకు సంబంధించిన సమస్యలు తీవ్ర స్థాయిలో గల ప్రాంతమును ఎంపిక చేసి ఆయా ప్రాంతములలో ఆయా ప్రయోగాలు చేపట్టడం బాగుంటుంది. అయితే డైట్ సిబ్బందికి ప్రయోగక్షేత్రం అందుబాటులో ఉండటం వల్ల వారి సాధారణ పనులకు అంతరాయం లేకుండా ప్రయోగాలు, పరిశోధనలు పరిశీలనలు చెయ్యటానికి వీలుంటుంది.

1. ఎంపిక చేయబడిన ప్రయోగక్షేత్రంలో ప్రాధమిక, ప్రాధమికొన్నంత, బహుళ ప్రయోజన పాఠశాలలు, కె.జి.బి.వి, ట్రైబల్ పాఠశాల, మైనారిటి పాఠశాల,

ఇ.సి. ఇ, అంగన్ వాడి, సి.ఇ.సి. ఓపేన్ స్కూల్, లు ఉండాలి. ఇలా అన్ని రకాల పాఠశాలలు ఉండటంవల్ల ప్రయోగాలు నిర్వహించడానికి, మూల్యాంకనం

చేయడానికి, క్రియాశీల పరిశోధనలు, మరియు వినూత్న అధ్యయనము లు చేయడానికి వీలుంటుంది.

2, విద్యా విషయకంగా వెనుకబడిన ప్రాంతాలను గుర్తించాలి అనగా చదువు పట్ల అవగాహన పాఠశాల అందుబాటు, నమోదు, నిలకడ, గుణాత్మకత లోపించిన ప్రాంతాలు.

3. రాజీవ్ విద్యా మిషన్, యన్. పి.ఇ,జి ఇ.యల్,క్లాప్స్, మద్యహ్నభోజన పధకం, రీడ్, రేడియో పాఠాలు, మనటి.వి, మొదలగు కార్యక్రమాలు అమలులో ఉన్న ప్రాంతాలను ఏంపిక చేయాలి.

4. . ప్రయోగక్షేత్రము ఎంపిక చేయబడిన ప్రాంతము లేదా మండలంలో అన్ని రకాల ప్రజలు అనగా వివిధ మతాలవారు కులాల వారు, ఆర్థిక స్థితి గతులు అన్ని వృత్తులవారు, వలస వచ్చిన వారు, సం చార జాతులు మొ..వారుండాలి.

5. ప్రయోగక్షేత్రమును ఎంపిక చేయడంలో అందరి సహకారము అవసరము అనగా అధ్యాపకుల, ఉపాధాయుల, విద్యార్థుల, ప్రజల సహకారము. ఈ విషయం చాలా ప్రాధ్యాన్యతను సంతరించు కుంటుంది.

6. సామాజిక సమస్యలైన, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు ప్రజల మూడనమ్మకాలు, లింగభేదమ, మొదలగువాటిని ప్రయోగక్షేత్రమును ఎంపిక చేయడంలో ప్రాధాన్యతాంశాలు గా పరిగణించాలి.

7. ప్రయోగక్షేత్రం, విద్యార్థులకు, ఉపాద్యాయులకు, ప్రకల్పనలు నిర్వహించుటకు ఉపాధ్యాయ విద్యాప్రణాళికలో భాగంగా ఉపయోగపడాలి.

ప్రయోగ క్షేత్ర పరిధి లోని కార్యక్రమాలు

ప్రయోగ క్షేత్ర పరిధిలో నిర్వహించదగిన కార్యక్రమాలను మూడు రకాలుగా విభజింప వచ్చును. అవి. 1. సంస్థాపరమైనవి,2. అవసరార్థం నిర్వహించ బడేవి,

3. నడుస్తున్న కార్యక్రమాలు.

సంస్థాపరమైన కార్యక్రమాలను 'డైట్'లో పనిచేసే ఉపాద్యాయులే చేపట్టవచ్చు. సమస్యలను గుర్తించి, కూలంకుషంగా చర్చించటం వల్ల సంస్థా పరంగా సమిష్టి నాయకత్వం సమస్యలకు పరిష్కారాన్వేషణ జరుగుతుంది. సమస్యలను పరిష్కరించేటప్పుడు స్థానికంగా వున్న నిపుణుల సలహాలను కూడ స్వీకరించవచ్చు.

ప్రయోగక్షేత్ర పరిధిలో నిర్వహించదగిన కొన్ని కార్యక్రమాలు దిగువ పొందు పరచబడినవి. అవి..

1. మద్యలో చదువు మానివేయడాన్ని అధ్యయనం చేయుట.

2. వివిధ సామాజిక వర్గాలకు చెందిన పిల్లలను, ముఖ్యంగా ఆడపిల్లలను బడి మానకుండా చూడటం.

3. 'డైట్' నిర్వహించే CLAPAS మొ.న ప్రత్యేక కార్యక్రమాలను అధ్యయనం చేయుట.

4. డైట్ భోధనాంశాలు మార్పులు.

5. సమాజ సహకారం తో సంస్థాగతమైన ప్రణాళికల తయారి.

6. బోధనానుబంధ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచటం.

7. పిల్లల అధ్యయానికి సంబందించి ప్రత్యేక ప్రణాళికల రూపకల్పన.

8. మధ్యాహ్న భోజన పథక నిర్వహణ- విదానాలు.

9. మానవ హక్కులు, పరిసరాల విద్యను ప్రవేశ పెట్టడం.

10. బాలికా సమస్యలు- నివారణ

11.షె.కు, మరియు షె.తెగలకు చెందిన పిల్లల హాజరు శాతాన్ని పెంచటం.

12. బాల కార్మికులకు, వలస కార్మికుల పిల్లలకు విద్యనేర్పించే ఏర్పాట్లు.

13. ఆడపిల్లల సమస్యల దృష్ట్యా బడి వాతావరణాన్ని అభివృద్ధి చేయటం.

14. ఉపాద్యాయుల్లో స్ఫూర్తి ప్రేరణలను పెంపొందించడం.

ప్రయోగక్షేత్రపరిధిలో అవసరార్ధం నిర్వహించే కార్యక్రమాలు మారుతున్న కాలానుగుణంగా, సమాజ అవసరాల దృష్ట్యా చేపట్టవలసి వుంది. దీనివల్ల తరగతి గదిలో జిల్లాల వారిగా విద్యార్థుల వివిధ అవసరాలు , సమస్యలు తీరుతాయి. దీనికి సంబందించి ఈ క్రింది కార్యక్రమాలు సూచించి బడినవి. అవి.

1. విద్యార్థి స్థితిగతుల గమనిక

2. కోహర్ట్ అద్యయనాలు

3. స్థానికంగా లభ్యమయ్యే సాధనాల ఉపయోగం

4. గిరిజన విద్యార్థుల సమస్యలు

5. భోధనోపకరణాలు

6. టైం టేబుల్, దాని సారాంశము

7. గ్రాంట్లు

8. లైంగిక విషయాలు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలానుగుణంగా ప్రవేశపెట్టే ప్రత్యేక పథకాల పర్యవేక్షణా బాధ్యత జిల్లా విద్యా శిక్షాణాలయాలపై వుంది. ఈ పథకాల అమలులో జరిగే అనేక తప్పొప్పులను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వల్ల ఆపథకాల ప్రయోజనం సంపూర్ణంగా చేకూరుతుంది. దీనికి సంబంధించి ఈ క్రింది కార్యక్రామాలు సూచించి బడినవి.

- క్లాప్స్ (CLAPS)
- రీడ్ (READ)
- బాలల సాహిత్యము
- తరగతి ఉపాద్యాయుడు
- సహచరుల బోధన
- అనేక భాషల్లో పాఠ్య పుస్తకాలు
- స్కూలు ఆవరణలు
- పాఠశాల నిర్వాహణ కమిటిలు
- సమాచార హక్కు, దాని అమలు
- ఎన్పియిజియియల్ పథకము (NPEGEL)
- కాల్ పాజెక్టు(CAL)
- మన టి.వి
- విందాము, నేర్చుకుందాము
- ఎడ్యుశాట్(EDUSAT)

- ఇ. లెర్నింగ్(E.Learning)
- గ్రేడింగ్
- మల్టీ గ్రేడ్ భోదన
- గోడ పత్రికలు
- దినచర్య వ్రాయటం
- పోస్ట్ బాక్స్
- రెడ్ రిబ్బన్ క్లబ్బులు
- ఎయిపి(AEP)_
- గ్రంధాలయాలు
- బాలికల విద్య- క్లస్టరు విధానం
- ఉపాధ్యాయ పరిశోధనా వేదికలు
- కస్తూరిబా గాంధీ విద్యా సంస్థలు
- గిరిజన పిల్లలకు గురుకుల పాఠశాలలు
- మధ్యాహ్న భోజన పథకం
- సమీకృత విధానము
- ప్రత్యామ్నాయ విద్యా విధానము
- ఉపాధ్యాయ సాధన- పరీక్షలు
- విమర్శనాత్మక అధ్యయనం

- లెక్కలు, భాషలు నేర్పుట, ఆటలు
- క్లబ్బులు (లెక్కలు, భాష, విజ్ఞాన శాస్త్రం, సాంఘీక శాస్త్రము)

ఎరిశోధనా విధానం :-Methodology

ప్రయోగ క్షేత్ర పరిధిలో సమస్యను బట్టి పరిశోధనా విధానం మారుతుంది. ఈ పరిశోధనా విధానం గుణాత్మకంగా, సంఖ్యాపరంగా వుంటుంది. గుణాత్మక విధానాలు ప్రత్యక్ష పరిశీలనా విధానాలపై ఆధారపడగా, సంఖ్యాపరమైన విధానం శాస్త్రీయ పద్ధతులపై ఆధారపడుతుంది. ప్రయోగ క్షేత్ర పరిధిలో కూలంకషమైన అధ్యయనాలు అవసరం. ఎన్నుకొన్న అంశాన్ని బట్టి పరిశోదనా విధానం మారుతుంది. ఈ సందర్భంగా ఈ క్రింది అధ్యయనాలను సూచించవచ్చు.

- వర్ణనాత్మక అధ్యయనం
- ప్రయోగాత్మక అధ్యయనం
- కేస్ (case) అధ్యయనం
- సామూహిక అధ్యయనం
- చారిత్రాత్మిక అధ్యయనం
- సహసంబంద అధ్యయనాలు

ప్రయోగ క్షేత్రములో పరిశోధన పద్ధతులు
(Lab Area Reserach Methods)

శ్రీమతి. రెహనా రఫత్
ప్రిన్సిపాల్
సమర్పణః ఆర్. విద్యాసాగర్
లెక్చరర్
డైట్,నల్లగోండ.

ప్రస్తుతం జనం పరుగిడేది పరిశోధన యుగంలో అన్ని రంగాలు పరిశోధనకు పట్టం కట్టాయి. తద్యారా సమాజం సర్వతో ముఖాభివృద్ధిని సాధించి ప్రగతి పధం వైపు సాగి పొతుంది. దీనికి నేటి వైజ్ఞానిక దృక్పధమే కారణం అని చెప్పవచ్చు.

పరిశోధన అంటె వెదకడం, అన్వేషించడం అని అర్థము. ఒక విషయాన్ని నిశితంగా, సమగ్రత చేసే అన్వేషనా యత్నల పరిశోధన. ఒక అం శాన్ని వైజ్ఞానిక దృక్పధంతో క్రమ పద్ధతిలో అన్వేషించి వాస్తవికతను అందించి, నూతన సిద్ధాంతాన్ని ప్రతి పాదించడం. అజ్ఞానం నుంచి జ్ఞానానికి చేసే ప్రయత్నమే పరిశోధన. నిజస్థితిని తెలుసు కోవడానికి చేస్తున్న ఏ ప్రయత్నం మైనా పరిశోధనగా భావించవచ్చు.

ఒక పాఠశాల, లేదా పాఠశాల సముదాయం, మండలం మరియు ప్రయత్నమే జిల్లా విద్యా ప్రయోగ క్షేత్రముగా విస్తృత రూపు దిద్దు కోనుటకు పరిశోధన పద్ధతులు ఏక్కువగా తోడ్పాటు నివ్వగలవు.

పరిశోధనాలో ఎన్ని రకాలున్నాయో చెప్పడం కష్టం. ఇప్పటి వరకు వచ్చిన పరిశోధనలను వర్గీకరించి దాని ఆధారంగా పరిశోధన రకాలను చెప్పడం మరింత కష్టం. ఎందు కంటే ప్రతి పరిశోధన తనకు తాను ఒక ప్రత్యేక విలక్షణ తత్వాన్ని కలిగి ఉంటుంది. ముఖ్యముగా ప్రయోగ క్షేత్రములోని సమస్యలు ప్రతి సమస్య ఒక

విభిన్న దృక్పథము కలిగి యుండి విలక్షణాత్వాన్ని ప్రస్ఫుటిస్తుంది. కాని కొన్ని పరిమితుల్ని దృష్టిలో ఉంచుకుంటూనే స్థూలంగా పరిశోధనలను రెండు విధాలుగా విభజింపవచ్చు. అవి.

1. పరిమాణాత్మక అధ్యయనము

(Quantitative Study)

2. గుణాత్మక అధ్యయనము

(Qualitative Study)

పరిమాణాత్మక అధ్యయనములో దత్తాంశాలను సంఖ్యాపరంగా విశ్లేషించ వచ్చు. మరియు గుణాత్మక అధ్యయనములో సంఘటనలను, వ్యక్తులను సంఖ్యాపరమైన దత్తాంశములను ఉపయోగించకుండా శాస్త్రీయంగా వివరించవచ్చు. దీనిలో వ్యక్తుల ప్రతి స్పందనలను జాగ్రత్తగా,తార్కికంగా, జాగరుకతతో విశ్లేషించడం జరుగుతుంది.

3. ప్రయోగ క్షేత్ర పరిధిలో గల సమస్యలను పరిశోధించుటకు సమస్యలను సూక్ష్మస్థాయిలో స్వతంత్రముగా లేదా సమన్వయం గా అధ్యయనం చేయుటకు విషయాంశముల అధారముగా పద్ధతులను ఎన్నుకోబడుతుంది.

ప్రస్తుత కాలంలో పరిమాణాత్మక పరిశోధన కన్నా గుణాత్మక పరిశోధనను ఏక్కువగా ఉపయోగిస్తున్నారు.

చాలా మంది పరిశోధకులు ఈ క్రింది విద్యాపరిశోధన పద్ధతులను అంగీకరిస్తున్నారు. అవి

1. ప్రయోగాత్మక పద్ధతిః- ఇందు ముందుగానే జరగ బోయే సంఘటనలను ఊహించిడానికి వాటి సంభవాన్ని నియంత్రించడానికి వీలుగా సంబంధాలను అన్వేషించే ప్రయత్నం చేస్తుంది.

' జాగ్రత్తగా నియంత్రించిన పరిస్థితిలో ఏమి జరుగుతుంది లేక ఏముంటుంది అని వివరించేది విశ్లేషించేది' ప్రయోగాత్మక పద్ధతి.

విద్యా పరిశోధనలో ప్రయోగాత్మక పద్ధతి శాస్త్రీయ ప్రయోగశాల మొక్క శాస్త్రీయ పద్ధతిని అను ప్రయుక్తం చేయడం, అన్వయించడం, శాస్త్రీయ పరంగా చూస్తే ఈ పద్ధతి చాల ఖచ్చితమైనది.

ఈ పద్ధతి జె. యస్. మిల్ అందించిన ఏకైక చర సూత్రం. ఈ సూత్ర ప్రకారం రెండు సన్నివేశాలు అన్ని విధాల ఒకే మాదిరిగా ఉన్నట్లయితే, ఏదో ఒక సన్నివేశానికి ఒక అంశాన్ని కలిపిన లేక తీసివేసిన ఏర్పడే తేడాను అవికలుపుట లేక తీసివేయుట వలన జరిగే ఫలితంగా చెప్పవచ్చు. కావున ఈ పద్ధతిని అవసరమయ్యే అన్ని కారకాలను నియం త్రించే ప్రయత్నంగా చెప్పవచ్చు.

ప్రయోగంలోని వివిధ రకాలు-

1 యత్న-దోష ప్రయోగం

2. నియంత్రించిన పరిశీలనాధ్యయము

3. సహజ ప్రయోగం

4. ఎక్స్-పోస్ట్ ఫాక్టో ప్రయోగం

5. ప్రయోగశాల ప్రయోగం

2.సర్వే పద్ధతిః- ఇది విస్తృతంగా వాడుకలో వున్న పద్ధతి. ఇది పరిశోధనలలో నున్న ఆన్వేషణాంశాన్ని నిర్ధారించే యత్నం చేస్తుంది.

ప్రధానమైన ప్రయోగక్షేత్ర విద్యా సమస్యలకు పరిష్కారాలను సూచించు దిశగా వివరించుట, పోల్చుట, ప్రామాణికరించుట, వర్గీకరించుట, మూల్యాంకనం చేయుట, సాధారణికరించుట మొదలైన అంశాల్ని అందిస్తుంది.

ఇందుకు మూడు రకాలుగా సమాచారాన్ని సేకరించుట:

1. ప్రస్తుత స్థితిలోని ముఖ్యాంశాలను అధ్యయనం చేసి విశ్లేషించుట ద్వార ఏమి ఉందో తెలుపుతుంది.

2. ఇతర ప్రదేశాలలో ఉన్న పరిస్థితులను లేక నిపుణులు ఏది అభిలషణీయంగా పరిగణిస్తారో దానిని అధ్యయనం చేయడం ద్వారా లక్ష్యాలను స్పష్ట పరచుట ద్వారా మనకు ఏమికావాలో తెలుపుతుంది.

3. ఇతరుల అనుభవాలు నిపుణుల అభిప్రాయాల ద్వారా లక్ష్యాలను సాధించటానికి వీలయ్యే మార్గాల్ని కనుగోనుటం ద్వారా లక్ష్యాలను ఎలా చేరుకొవాలో తెలుపుతుంది.

3. చారిత్రక పద్ధతిః- ఈ పద్ధతి గతానికి సంబంధించినది. గతంలోని వాస్తవాల ఆధారంగా ప్రస్తుత దృక్కోణాన్ని చూపే ప్రయత్నం చేస్తుంది.

ఈ పద్ధతి మానవ విజయాల (సాధనపై) అర్ధవంతమైన నమోదు, ప్రస్తుతాన్ని అర్ధం చేసుకోవడం, కొంతవరకు భవిష్యత్తును ఊహించి తెలుపడంలో సహాయ పడుతుంది. శాస్త్రీయ పద్ధతిని అనువర్తించి గత సంఘటనలను వివరించి విశ్లేషించడం జరుగుతుంది.

ఇంకా ఈ పద్ధతిలో విద్యా సమస్యకు సం బంధించిన ప్రయోగ క్షేత్ర పూర్వపు అం శాలను తిరిగి పరిశీలించే ప్రయత్నం చేస్తుంది. ప్రస్తుత కాల సమస్యలను అర్ధం

చేసుకోవడానికి విద్యారంగానికి సంబంధించిన విద్యాతత్వ సూత్రాలు, ప్రాథమిక,ప్రాథమికొన్నత విద్య, అత్యున్నత విద్య మొదలైన వాటిలోని చారిత్రక సమాచారం, ప్రయోగ క్షేత్ర పరిశోధనకు తోడ్పడుతుంది.

4. పరిశీలన పద్ధతిః- ప్రాథమిక పరిశోధన సాధనాల్లో ' పరిశీలన' ముఖ్యమైన అంశం. ' ఒక అంశాన్ని పూర్తిగానూ నిశితంగానూ చూడడం, చూస్తున్నపుడు ఒక ప్రత్యేక ఉద్దేశంతో చూడడం చూస్తున్నవారు తాము అందులో పూర్తిగా లీనం కాకుండా చూడడం' అని పరిశీల్న నిర్వచనం ఎమ్. హెచ్.గోపాల్ గారు చెప్పారు. పరిశీలన అంటే పంచేంద్రీయాల ద్వార తెలుసుకుంటున్న ప్రజ్ఞా విశేషాలే.

విషయ సామాగ్రి సేకరణలో ముఖ్యంగా క్షేత్ర పర్యటనలో ప్రత్యక్ష పరిశీలన పద్ధతి పాటించడం వల్ల ప్రయోగక్షేత్ర పరిశోధనలలో మంచి ఫలితాలను ఎదురు చూడవచ్చు.

అధ్యయన సమాచార సేకరణ సాధనాలు

(Tools of study)

Principal
DIET, kammam

పరిశోధన చేయడంలో మనం అనేక సమాచార సేకరణ సాధనాలు ఉపయోగిస్తాం. వీటి ఆధారంగా లాబ్ ఏరియాలో మనం చేయదలచు కున్న సమస్యల సాధన కోసం వీటిని అమలు చేసి, వాటి ఫలితాలు విశ్లేషణ ద్వారా సమస్య సాధనకు అనువైన సుచనలు కనుగోన వచ్చును. వీటిలో ముఖ్యమైనవి.

1. **ప్రశ్నావళి** (Questionnaire): వీటిని వ్యక్తిత్వ అంచనాలలో ముఖ్యమైనది. తరచు వాడే పదతి ఇది. విద్యారంగం లో ఎదురవుతున్న అనేక అం శాలకు సం బందించిన సమాచారం దీని ద్వారా సేకరించవచ్చును. విషయానికి సం బంధించిన అనేక ప్రశ్నలు ఇవ్వడం జరుగుతుంది. ప్రశ్నకు ఎదురుగా అవును/కాదు సం దిగ్ధం అన్నదానికి లేదా అవును/కాదు అనేదానికి జవాబు ఇవ్వడం జరుగు తుంది. ప్రశ్నావళి రెండు రకాలుగా ఇవ్వవచ్చును.

1. **నిర్ధారిత ప్రశ్నావళి (closed form of Questionnaire)**ఈ ప్రశ్నావళిలో అవును, కాదు, సందిగ్ధం అనే మూడింటిలో ఒకటి తప్పని సరిగా ఎంపిక చేయాలి.

2. **స్వేచ్ఛా పూరిత ప్రశ్నావళి** (opcn ended Questionnaiare)దీనిలోని ప్రశ్నలకు స్వేచ్ఛగా సమాధానాలు వ్రాయవచ్చును, వ్యక్తి తన అభిపాయములను విశదీకరించడానికి వీలుంటుంది.

అభిప్రాయ శోధికః-

విద్యా సం బంధమైన లేదా నిర్వహణ సంబంధమైన కోన్ని ముఖ్యమైన విషయాలపై వ్యక్తుల అభిప్రాయములు లేదా నమ్మకాలను అధ్యయనం చేయడానికి అభిప్రాయ శోధిక ముఖ్యసాధనం గా ఉపయోగిస్తాం.

విద్యార్థుల ప్రవర్తన అతి సం క్లిష్టమైనది. మరియు వ్యక్తులు ఏమినమ్ముతారు? ఎలా భావిస్తారు? అనేది అంచనా వేయడం చాలా కష్టం. కనుక వారి నమ్మకాలు భావనలు మరియు ఆలోచనా విధానంపై ఆధారపడవసిందే.

ఇందులో వ్యక్తులు వ్యక్త పరిచే ప్రతి చర్యలను బట్టి పరిశోధకులు అభిప్రాయాలను సేకరించి వాస్తవ అభిప్రాయాలను అంచనా వేయగలుగుతాము.

ప్రశ్నావళులలాగానే ఉన్నప్పటికి అభిప్రాయ శోధికలు ఒక విషయంలో తేడాను కనబరుస్తాయి. ప్రశ్నావళిలో అన్ని రకాల సమస్యల ను విశ్లేషణ లో ఉపయోగిస్తాము కాని అభిప్రాయ శోధికలు వ్యక్తిత్వ అంచనాకు దోహదపడతాయి.

3. వైఖరి మాపనిః-

దీనిని వ్యక్తుల, విషయాల, వస్తువల గురించి వ్యక్తి ప్రత్యేక పద్ధతిలో ఆలోచంచే ప్రత్యక్షించే, ప్రవర్తించే విధానమే వైఖరి. వ్యక్తుల వైఖరులను కోలిచే వాటినే మాపనులు అంటారు. కొన్ని ముఖ్యమైన వైఖరి మాపనులు

1.థర్స్టన్ వైఖరి మాపనిః- ఒక విషయం పట్ల అనుకూల, ప్రతికూల అభిప్రాయాల కు సంబంధించిన అనేక ప్రవచనాలు సేకరించిన తరువాత అనుభవం గల నిర్ణేతలకు ఇస్తారు. వీటిలో అనుకూల స్థాయి నుంచి ప్రతికూల

స్థాయి వరకు స్పష్టమైన తారతమ్యాలు ఉండేవిధంగా అమర్చినిర్ణేతలు ఇచ్చిన విలువలను మాధ్యమికాన్ని గణన చేసి మాపని విలువను నిర్ణయిస్తారు. ఈ విధంగా తయారైన స్కేలు లోని (మాపని) అంశాలు ప్రమాణీకృతం చేసే ప్రయత్నం చేస్తాయి. దీని సహాయం తో వైఖరులను గణన చేస్తారు.

2. లైకర్ట్ వైఖరి మాపనిః- ఈ మాపని ఎక్కువగా వైఖరులను మాపనం చేసేందుకు విస్తారంగా ఉపయోగిస్తున్నరు. అంగీకారాన్ని లేదా వ్యేతిరేఖతను తెలియజేసే 5 ఐచ్చికాలు నిర్దేశితమై ఉంటాయి. అంతర్గతంగా అంశాలు అమర్చబడి వైఖరుల భేధాలు తెలియజేస్తాయి.

ఉదాహ- విద్యా విధానంలో 'డి' గ్రేడు పిల్లల స్థాయిని పెంచుటకు స్వయం అభ్యసన కృత్యాలు ఉపయోగ పడతాయి అను అంశము పై ఉపాధ్యాయుల వైఖరులు తెలుచుకోనుటకు ఒక ప్రశ్న ప్రవచనం ఇచ్చి దాని ఎదురుగా ఐదు ఐచ్చికాలను పొందుపరుస్తారు.

ప్రశ్న	'డి' గ్రేడు పిల్లల అభివృద్ధి కి స్వయం అభ్యసన కృతాలు ఉపయోగపడతాయి,	1	2	3	4	5
		ధృడంగా అంగీకరిస్తాను,	అంగీకరిసాను	తటస్థం	వ్యతిరేకిస్తాను	ధృడంగా వ్యతిరేకిస్తాన

3.సోషల్ డిస్టెన్స్ స్కేలుః- బోగార్డ స్ ప్రతిపాదించిన ఈ మాపని లో ఒక వ్యక్తి లేదా ఒక సముహం నుంచి ఒక విషయం ఏ స్థాయి వరకు అంగీకరించడమైనదో లేదా తోసిపుచ్చడం. జరిగిందో మాపనం చేయడానికి ప్రయత్నిస్తుంది.

ఉదాః- ప్రాథమిక స్థాయిలో CLAPS ప్రోగాము ద్వారా వెనుకబడిన పిలలలో గుణాత్మక విద్యను పెంపోందించింది, స్కూలు కాంప్లెక్సుల ద్వారా మానవ వనరులు, భోధనా సామాగ్రి వినియోగము పెరుగుతుంది, వంటి విషయాలను ఉపాధ్యాయుల, మండలవిద్యాధికారుల అభిప్రాయాలను మాపనం చేయవచ్చును.

4.శోధన సూచిక (Interviews)

ఇది సులభమైనది. ఇందులో అనేకమైన ప్రవచనాల పట్టిక లేక అంశాల పట్టీకపై వ్యక్తి తనకు సం బందించిన అంశాలను లేక ప్రవచనాల్ను టిక్() మార్కుతో గుర్తిస్తారు.

5.నిర్ధారణ మాపనులుః-

ఒక వ్యక్తి గురించి లేదా విషయం గురించి ఇతరులు ఏర్పరచుకోనే అభిప్రాయాలను తెలుసుకోనేవే నిర్ధారణ మాపనులు. ఈ మాపనిలో మూర్తిమత్వ లక్షణాలకు సంబందించిన వాక్యాలుంటాయి. ప్రతివాక్యం ఎదురుగా సమాన అంతరాలతో బిందువు లుంటాయి. ఈ బిందువులు చేసి సంఖ్యలో ఉంటాయి. ఇవి.3,5.7. బిందువులు. బిందు మాపని మద్యలో తటస్థ వర్ణన ఉంటుంది. దీనికి ఒక పార్శ్వంలో ధనాత్మక ఆరోహన క్రమం లో బిందువులు ఉంటాయి. వేరోక పార్శ్వం లో రూణాత్మక అవరోహణ క్రమంలో బిందువులు ఉంటాయి. ఉదా. ఒక వ్యక్తి లోని ఔదార్యం, నాయకత్వం, నిజాయితీ అంచనా వేయడానికి బిందుమాపని క్రింది విధంగా ఉంటుంది.

1	2	3	4	5	6	7
అత్యుత్తమం,	చాలా బాగుంది	బాగుంది	తటస్థం	సగటుకు తక్కువగా	హీనంగా	చాలా హీనంగా

నిర్ధరణ మాపనులు రెండు రకాలు..అవి

1. స్వీయ నిర్ధారణ మాపనులు (Self Ratings)

2. ఇతరులచే నిర్ధారణ మాపనులు (Rating by others)

6.దత్తాంశ పట్టికః-

చాలా పరిశోధనలలో పరిశోధకులు వ్యక్తులు లేక సంస్థల గూర్చి కొన్ని యదార్థ సమాచారాలను సేకరించవలసి ఉంటుంది. ఇలాంటి సమాచార సేకరణలో దత్తాంశ పట్టీకలు ఉపయోగపడతాయి. సమాచార సేకరణలో వ్యక్తి గత నిర్ణయాలు లేవు కాబట్టి ఏవరైనా సమాచారాన్ని భర్త చేయవచ్చును.

ఉదాః- 1. పాఠశాలలోని గదుల సంఖ్య

2. కుర్చీల సంఖ్య

3. టేబుళ్ల సంఖ్య

4. ఎప్పుడు స్థాపించబడింది.

5. ప్రధానోపాధ్యాయుని పేరు.. మొ.. వి..

7. మానసిక పరీక్షలు

మానసిక లక్షణాం శాలను పరిమాణాత్మకంగా అంచనావేయడానికి ఉపయోగించే ప్రమాణిక పరీక్ష లే మానసిక పరీక్షలు. ముఖ్యంగా ప్రజ్ఞా, మూర్తి మత్వ లక్షణాం శాలు అభిరుచులు, సహజ సామర్థ్యాలు,సృజనాత్మకత మొదలైన కారకాలను అధ్యయనం చేయడానికి ఈ పరీక్షలు ఉపయోగపడతాయి.

8. సాంఘిక మితిః- దీనిని జె.ఎల్. మొరేనో ప్రతిపాదించారు, ఇది ఒక సముహంలో ఆకర్షణ , వికర్షణ, సాంఘిక సం బందాలను చూపే పద్ధతి. ప్రతి సభ్యుడు ప్రతి ఇతర సభ్యునికి అనుకూల, వ్యేతిరేక వర్ణనల ను చేస్తారు. ఈచేసిన ఫలితాలను సోషియోగ్రామ్ ద్వారా ఎక్కువ అనుకూల వర్ణనలు గల వ్యక్తిని స్టార్ అని తక్కువ గణనలు వచ్చిన వ్యక్తిని ఏకాకి అని అందురు.

9. పరిపృచ్ఛాః- (Interview)

ఇది ముఖా ముఖి గా జరిగే చర్య. ఇందులో పరిపృచ్ఛకుడు (Interviewer) కొన్ని ప్రశ్నలను ముందుగా తయారు చేసుకోని ఆ ప్రశ్నలను పరిపృచ్ఛితునికి (Interviewee) చేసి తను ఇచ్చిన జవాబులను బట్టి వాని మూర్తిమత్వాన్ని అంచనా వేస్తారు. ఇందులో ముఖ్యంగా పరిపృచ్ఛకుడు పరిపృచ్ఛితునితో మంచి అవగాహన ఏర్పరచుకోవాలి. పరిపృచ్ఛలలో నిర్ధారిత, అనిర్ధారిత, స్వేచ్ఛాపూరిత, పీడన సహిత అనే రకాలు ఉంటాయి.

10. పరిశీలనఃా-

జంతువుల, మానవుల ప్రవర్తనను జాగ్రత్తగా గనమించడాన్ని పరిశీలన అంటారు. పరిశీలించడం అంటే విషయ నిర్ధిష్టతతో, సన్నద్ధతతో, ఆసక్తి తోను చూడడం. ఒక వ్యక్తి ముందుగా నిర్ణయించుకోన్న పరిశీలనాం శాలను సన్నద్ధతతోను, ఆసక్తి తో ను చాలా స్పష్టంగా, నిశితంగా చూడటాన్ని, పరిశీలన అని నిర్వచించవచ్చు.

పరిశీలనలో సహజ పరిశీలన, నియంత్రిత పరిశీలనలో, సంచరిత పరిశీలన అసంచరిత పరిశీలన అనుకొన్ని పరిశీలన రకాలు ఉన్నాయి.

11. నివేదికల విశ్లేషణ:-

గుణాత్మక పరిశోధనలలో సాధారణం గా ఒక విషయాన్ని గుణాత్మక వివరణ ద్వారా సేకరిస్తారు. దీని కొరకు రకరకాల నివేదికలను విశ్లేషణ చేయవలసి ఉంటుంది. వివిధ విషయాలను వేర్వేరు కోణాల్లో చాలా లోతుగా వెతకడానికి నివేదికలు దోహదం చేస్తాయి. **ఉదా:-** సర్క్యులర్లు, నోటిఫికేషన్లు, విధానాలు, చర్చల రికార్డులు మనకు అనేక విషయాలలో ప్రముఖ పాత్రను పోషిస్తాయి, అలాగే సమాచార సేకరణలో ఉపయోగిస్తారు.

నమూనా పత్రాలు(Formats)

ప్రతి జిల్లా విద్యాశిక్షణా సంస్థకు అనుబంధంగా ఒక ప్రయోగ క్షేత్రాన్ని ఎన్నుకొని విద్యారంగంలో దైనందిన జీవతంలో ఎదురయ్యే సమస్యలకు సమాధానాలను లేదా పరష్కార మార్గాలను కనుగొటకు ప్రయోగ క్షేత్రము ఎంతగానో ఉపయోగపడు తుందని విద్యావేత్తలందరు నొక్కి వక్కాణిస్తున్న విషయం అందరికి సుపరిచితమే కదా! ప్రయోగ క్షేత్రాలు అవసరమైనచో ఒకటికి మించి కుడా ఉండవచ్చునని వేరుగ చెప్పనవసరము లేదు.

ప్రయోగక్షేత్రములో చేపట్టబోయే విషయాలకు లేదా సమస్యలకు సంబంధించి ఒక నమూనా పత్రాన్ని రూపొందించు కొన్నచో సులభంగా విషయాలను రాబట్టుకోవచ్చును. సమస్యకు సంబంధించి అనువైన ఫార్మాట్లులను రూపొందించుకొనుట చాలా ముఖ్యమైన అంశంగా పరిగణించాలి. అలా రూపొందించుకొనుట వలన విలువైన లేదా ముఖ్యమైన సమాచారాన్ని తప్పకుండా సేకరించుకొనుటకు వీలవుతుంది. ఇట్టి నమూనా పత్రాల వలన సమస్యను చక్కగా అర్థం చేసుకొనుటయే కాకుండా సులభంగా విషయాలను క్రోడీకరించవచ్చును.

ప్రయోగక్షేత్రంలో వినియోగించే నమూనా పత్రాలు, సాధారణంగా మూడురకాలుగ ఉంటాయి. అవి.

1. మూల్యాంకన అధ్యయనము**(Evaluation Study)**

2.చర్యాత్మక పరిశోధనా అధ్యయనము లేదా క్రియాశీలక ✓

పరిశోధనలు **(Action Reserch Study)**

3. ప్రయోగాత్మక పరిశోధన**(Experimentation**

మూల్యాంకన అధ్యయనముఃా-

ప్రభుత్వము విద్యా వ్యవస్థలో అనేక వినుత్న కార్యక్రమాలను అమలు పరస్తున్న విషయం తెలిసినదే. పిల్లల నమోదు, పిల్లలను బడిలో నిలుపుటకు మరియు గుణాత్మక విద్యా నందించుట మరియు సమాజ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అనేక కార్యక్రమాలను రూపొందించు చున్నారు.

మన ఆంధ్రరాష్ట్రములో మధ్యాహ్నన భోజన పథకము, నమోదు కార్యక్రమాలు, కొహర్టు అధ్యయన పరిశోధనలు, పిల్లల అభ్యసన అభివృద్ధి కార్యక్రమాలు, చదువు, ఆనందించు మరియు అభివృద్ధిచెందు (ఱీఆఉ) కార్యక్రమము, గ్రేడింగు విధానము, కంప్యూటరు ఆధారిత అభ్యసన కార్యక్రమము (ఈఆఛ, బాలికల విద్య మొ.. కార్యక్రమాలు ఎన్నో అమలు చేయబడుచున్నవి. జిల్లా విద్యా శిక్షణా సంస్థ మరియు తదితర క్స్టే స్థాయి అధికారులు ఇట్టి కార్యక్రమాలను అమలు చేయుటకు సహాయ సహకారాలను అందించుచున్న విషయము తెలిసినదే.

3. వివిధ రకాల కార్యక్రమాలు ప్రభావము ఫలితాలు ఎట్లున్నాయో తెలిసికొనుటకు ఆశించిన ఫలితాలు అందుతున్నాయో లేదో కనుగొనుతకు ప్రయోగ ములో మూల్యాంకనా అధ్యయనాలను చేపట్టుటకు ఈ క్రింది నమూనా పత్రాన్ని వినియోగించుకొవచ్చు.

1. శీర్షిక
2. ఉపోద్ఘాతము
3. ప్రాముఖ్యత మరియు అవసరము

4. మూల్యాంకన అధ్యయన లక్ష్యాలు

5. ప్రతిచయనము

6. అధ్యయన విస్తృతి లేదా పరిధి మరియు పరిమితులు

7. పరికరాలు లేదా పనిముట్లు

8. విషయ సేకరణ

9. విషయ విశ్లేషణ

10. ఫలితాలు, తదుపరి ప్రతిపాదనలు.

చర్యాత్మక పరిశోధన

ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో అనేక రకాలైన సమస్యలు ఎదుర్కొంటూ ఉంటారు. బోధానాభ్యసన ప్రక్రియ లో అనేక విషయాలకు, సమస్యలకు పరిష్కార మార్గాలను ఉపాధ్యాయులు కనుకొనుటకు చర్యాత్మక పరిశోధన తోడ్పడుతుంది ప్రయోగక్షేత్రములో సమస్యలకు గల కారణాలేమిటో, కార్యకారణ సంబంధాలు ఎలా ఉన్నాయో, పరిష్కార మార్గాలను పరీక్షించి పరిశీలించుటకు వీలవుతుంది.

చర్యాత్మక పరిశోధన వలన ఉపాధ్యాయుల, అధ్యాపకుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించుటకు వీలుపడుతుంది. తద్వారా విద్యార్థుల అభ్యసన సమస్యలను పరిష్కరించవచ్చు. విద్యా విషయాలలో ఉన్న సమస్యలకు నిశిత పరిశోధనల ద్వారా పరిష్కార మార్గాలను అన్వేషించవచ్చు. కనుక చర్యాత్మక పరిశోధన ఉపాధ్యాయునికి దిశా నిర్దేశ్యములను చేస్తుంది.

నిత్య జీవితంలో ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కార వేదికగ ప్రయోగక్షేత్రము ఉపయోగపదుతుంది. సూక్ష్మ స్థాయిలో ఎదుర్కొనే సమస్యలకు సమాధానాలను కనుగొనుటకు ప్రయోగక్షేత్రము కార్యస్థానమవుతుంది. ఉపాధ్యాయునిలో ఆత్మస్థైర్యము, విశ్వాసము పెంపొందించుటకు వీలు పడుతుంది. విద్యార్థుల సమస్యలకు పరిష్కార మార్గాలను సూచిస్తుంది. పరిష్కార మార్గాలకు వేదికగా ప్రయోగక్షేత్రము ఉపయోగపడుతుంది అనేక పరిశోధనలుచేపట్టుటకు వీలుపడుతుంది.

చర్యాత్మక పరిశోధనలు చేపట్టుటకు ఈ క్రింది నమూనా పత్రమును ఉపయోగించుకోవచ్చు.

1. శీర్షిక లేదా ప్రకల్పన శీర్షిక
2. సమస్యా రంగము
3. సమస్య నిర్దిష్టత
   - సమస్యలోని ప్రత్యేకత
4. సమస్యకు గల కారణాలు
5. సమస్యను సాధించుటకు తోడ్పడే ముఖ్యమైన అంశాలు
6. సమస్య- దత్తాంశాలు
7. చర్యాత్మక నమూనా
8. మూల్యాంకణా ప్రభావము
9. కాల పరిమితి
10. వ్యయ పరిమితి.

ప్రయోగాత్మక పరిశోధనలు - పరిశోధన అధ్యయనాలు

ఒక సమస్యకు గల కార్యకారణ సంబంధాన్ని అవగాహన చేసికొనుటకు ప్రయోగాత్మక పరిశోధన ద్వారా వీలుపడుతుంది. జిల్లా విద్యా శిక్షణా సంస్థ ఉపన్యాసకులు వారికిగల వినూత్న భావాలను పరీక్షించుటకు ప్రయోగక్షేత్రము ఒక ముఖ్య భూమికగ (క్షేత్రము) ఉపయోగపడుతుంది. ప్రయోగ క్షేత్రములో పరీక్షించి విశ్వసనీయతను పెంపొందించవచ్చు. పరీక్షించుకుండా విషయాలను తరగతిగతిలో అమలు పరుచుట రుద్దడమే అవుతుందికాని సత్ఫలితాలనివ్వవు. ఉపాధ్యాయులు తమ నూతన లేదా వినూత్న భావాలను లేదా ఊహలను క్షేత్రస్థాయిలో పరీక్షించి సత్ఫలితాలు యిచ్చిన వాటిని అమలు చేయవచ్చు.

ఒక్కోసారి విద్యావిషయములో పరీక్షించుట చాలాకష్టముగా ఉంటుంది. కారణము మేమనగా విద్యావిషయాలను మానవులు లేదా విద్యార్థుల మీద పరీక్షించవలసి యున్నందువలనే. విద్యార్థులతో ప్రత్యక్ష సంబంధముతో ఉపాధ్యాయులు మెలగ వలసి ఉంటుంది. కనుక నూతన విషయాలనే ప్రయోగక్షేత్రములో ప్రవేశపెట్టి పరీక్షించి సత్ఫలితాలు యిచ్చిన వానినే అమలు చేయడం ద్వారా విద్యావిధానాన్ని పటిష్ట పరచవచ్చు.

ఈ క్రింది నమూనా పత్రాన్ని అనుసరించవచ్చు

1. శీర్షిక లేదా పరికల్పన శీర్షిక

2. సమస్య ను నిర్వచించుట

3. అధ్యయన లక్ష్యాలు

4. అధ్యయన పరిధి మరియు పరిమితి

5. దత్తాంశాలు

6. పరిశోధనా ప్రశ్నలు

7. ఆశించిన ఫలితాలు

8. అధ్యయన పద్ధతులు- ప్రయోగాత్మక నమూన

9. ప్రయోగాత్మకత- దత్తాంశాల సేకరణ

10. విషయవిశ్లేషణ

11. కనుగొన్న విషయాలు-సలహాలు - సిఫారసులు

12. కాల పరిమితి

13. వ్యయ పరిమితి

కె. లోకనాధం
ప్రెసిడెన్సీ చిల్లులు

నివేదిక సమర్పణ

శ్రీ. ఎస్. కరీముల్లా బాష
ప్రిన్సిపాల్,డైట్,రాయచోటి,కడప

- పరిశోధనలో అతి ముఖ్యమైన భాగము ' నివేదిక సమర్పణ' అని వేరుగా చెప్పక్కర్లేదు. దేహములో గుండె వంటిది.
- పరిశోధనాక్షేత్రములో డాక్యుమెంటేషన్ చాల ముఖ్యమైనది. ఇందులోగమనించిన విషయాల క్రోడీకరించుట మరియు అర్హులైన వారందరికి విషయాలపై అవగాహన కొరకు పంపకం చేయుట.
- పరిశోధన పరిధి, చేయువిధానము, నివేదికను వ్రాయడం పరిశోధనలో ముఖ్యాంశాలు అవుతాయి. శాస్త్రీయ పరంగా ఒక సమస్యను ఎంపిక చేసి, దాని పరిష్కార మార్గాల అన్వేషణ అనేది ప్రముఖ పాత్ర వహిస్తాయి.
- నివేదిక సమర్పణలో ఈ క్రింది అంశాలు ప్రధాన పాత్ర వహిస్తాయి. అవి.

1. ఉపోద్ఘాతము:-

గతంలో జరిగిన పరిశోధనల ద్వారా తెలియని తరగతి అంశాల గూర్చి సమస్యగా తీసికొంటాము.

2. సమస్యను ఎంపికచేయుట:- గతంలో ఎంపిక చేయబడని తరగతి సమస్యను ఇప్పుడు తీసికొని పరిష్కరించే మార్గాల గూర్చి ఆలోచించే ప్రయత్నం.

3. లక్ష్యముల నిర్దేషణ:-

ఒక సమస్య గూర్చిన కొన్ని ఉపయోగాల గూర్చి మనస్సులో తలస్తూ ఒక పరిధిని నిర్ణయించి అందులో సాధించదలచిన రెండు, మూడు సామర్థ్యాల గూర్చి కొన్ని లక్ష్యముల నిర్దేషించుకుంటాం.

ఉదా.. ఒక తరగతిలో ఒక సబ్జక్టు చెప్పుటలో ఒక పీరియడులో సాధించదలచిన నైపుణ్యాలు, సామర్థ్యాల గూర్చిన నిర్దేషణ

4. ప్రయోగక్షేత్ర కృతాలు:-

1. పాఠశాల పరంగా, తరగతి పరంగా, సబ్జక్టు పరంగా
2. ప్రత్యేక లక్ష్యాలు (ప్రార్థనాఅసెంబ్లీలో మొద..)
3. మధ్యాహ్న భోజన పధకం మొద..లగు ప్రొగ్రాములు
4. ప్రయోగక్షేత్ర పరిధి, సాంపుల్ ఎంపిక (5 పాఠశాలల్లోని 5 వ తరగతి పిల్లలు)

5. ప్రయోగ పద్ధతులు:-

1. వివరణాత్మక పద్ధతి
2. ప్రయోగాత్మక పద్ధతి
3. వ్యక్తిగత / ఒకే అంశం పై ప్రయోగాలు
4. చారిత్రాత్మక పరిశోధన
5. సమాజ ప్రధానమైన పరిశోధన మొద...
6. చర్యాత్మక పరిశోధన
7. పరిస్థితులల్లో పరిశోధన **(Situational)**

6. ప్రయోగ సాధనాలు **(Tools)**

1. ఇంటర్వ్యూలు - పత్రాలు 1.వ్యక్తి గతం

2. గ్రూపు

2. పరిశీలనా పత్రాలు

3. సాధించిన ఫలితాల **(Achievement)** పత్రాలు

4. తక్కువఖర్చుతో కూడిన వస్తువులు (పత్రాలు)

5. వస్తుసామాగ్రి ప్రొగుచేయడం

6. పజిల్స్ మొద...

7. పరీక్షలు (ఇంటలిజేంట్ టెస్టులు)

8. షె. కు. షె.తె, దళితులు, వెనుకబడిన కులాల వారు రెండు లేక మూడు భాషలు రానివారు

9. కాలనిర్ణ్య పట్టికలు

10. గ్రాఫు బొమ్మలు మొద..

7. విషయసేకరణ

8. విషయ విశ్లేషణ

9. ఫోటో గ్రాఫులు

10. బార్ బొమ్మలు

11. రెఫరెన్సు పుస్తకాలు/గ్రంధాలు/ రచనలు(**NCERT,SCERT** ముద్రణలు కూడ)

12. పాల్గొన్న విద్యాధికులు, రచయితలు, విషయనిపుణులు, జాతీయ విద్యాశిక్షణా సంస్థ, రాష్ట్ర విద్యాశిక్షణా సంస్థ, జిల్లా విద్యాశిక్షణా సంస్థ అధ్యాపకులు, ఉపాధ్యాయులు మొదలగువారు.

నివేదికలలో ముఖ్యంగా ఉపాధ్యాయుడు తీసికొన వలసిన జాగ్రత్తలుః-

1. సరళమైన నిత్యజీవితంలోఉపయోగించే భాష నివేదికలో చోటు చేసుకొవాలి.

2. నివేదిక సంక్షిప్తంగాను, ఖచ్చితంగాను ఉండాలి. చదువరులకు ఆకర్షణీయంగా ఉండేటట్లు జాగ్రత్త పడాలి.

3. విశ్లేషణ, అన్వయం, అమలు ద్యారా విస్తృతికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

4. నివేదికల తన అనుభవాలు పరిశోధనల అంశాలతో జోడించి చెప్పాలి.

5. నివేదిక శాస్త్రీయ ధృక్పధాన్ని పెంపోందించాలి దీని అమలు ఇతరులలో ఆలోచనా శక్తిని పెంపొందించి,వారిలో స్పూ ర్తికి దారి తీయాలి.

6. నివేధిక కేవలం తన పరిశోధన కు పరిమితం అవుతూ ఉపాధ్యాయుల్లో సాధారణీకరణకు ఏవిధంగా దారితీస్తుందో మార్గం తెలియజేయాలి.

Suggestive list of suggested problems:

అమలు పర్చుటకు వీలైన కార్యక్రమాలు

ఆదివాసులు (గిరిజనులు) గిరిజనేతరులు అని అనేక రకాల జాతుల వారు ఉన్నారు. వారి పిల్లలకు యిప్పటికీ విద్యా సౌకర్యాలు సరిగా అందటం లేదు. అందువల్ల వారి జీవితాలపై ఈ ప్రభావం చాలా ఉంది. అట్టి పిల్లల విద్యా స్థితిని సమీక్షించి వారిని పాఠశాలలకు తీసుకొని రావటానికి పాఠశాలలో వారు విద్యను కొనసాగించటానికి అవసరమైన అద్యయనాన్ని చేసి ఈ సమస్యకు తగిన పరిష్కారమును కనుగొనవలసి ఉంది.

1. తక్కువ నమోదు, తక్కువ నిలకడ మరియు తక్కువ గుణాత్మకత గల పిల్లల వివరాలు ప్రత్యేకంగా యస్.సి, యస్.టి మరియు మైనారిటి, మురికి వాడలు, మొదలగు ప్రాంతములకు చెందిన వారివి.

2. వలస పోయిన , పట్టణాలలో బలహీన వర్గాలు మొదలగు పిల్లల విద్యా సమస్యలు.

3. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమ ప్రభావం పిల్లల గుణాత్మకత పై ముఖ్యంగా క్లాప్స్ అంశాలైన భాష మరియు గణితములలో.

4. కొన్ని వెనుకబడిన సమూహాలు విద్యా కార్యక్రమములలో పూర్తిగా పాల్గోనటం లేదు, ఎందుకు?

5. ఇ.సి,ఇ కేంద్రములందు నమోదయిన మొత్తము 1,47,036 మంది పిల్లలలో 76,548 మంది పిల్లలు మాత్రమే 1 వ తరగతిలో చేరినట్లు చెప్పబడినది. మిగిలిన పిల్లల సంగతేమిటి?

6. 2001-2002 నుండి 2006-2007 వరకు సంవత్సరాల తరబడి ప్రభుత్వ మరియు ప్రభుత్వ నిధులతో నడపబడుచున్న పాఠశాలలో సాధారణంగా నమోదు గణనీయంగా తగ్గుతూ వస్తోంటే ప్రవేటు పాఠశాలలలో నమోదు పెరుగూతు వస్తోంది.ఎందువల్ల?

7. 2000-01 నుండి 2006-07 వరకు సంవత్సరాల తరబడి ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలలలో (అనగా 1 నుండి 6 వ తరగతుల వరకు) విద్యార్థుల ట్రాన్సిషన్ క్రమముగా పెరుగుతూవస్తోంది. కాని నూరు శాతం గాని నూరు శాతానికి సమీపిస్తోందడం గాని జరగటం లేదు. ఎందు వల్ల?

8. ఆంద్రప్రదేశ్ సమాచారమును ప్రాంతాల వారిగా పరిశీలించినప్పుడు కోస్తా ఆంద్ర మరియు రాయలసీమ ప్రాంతాల కన్నా తెలంగానా ప్రాంతము నందు అక్షరాస్యతా శాతం తక్కువ గాను, పెద్ద సంఖ్యలో బడి బయట పిల్లలు, ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల నిలకడ శాతం తక్కువగాను ఉంటుంది. ఈ సమస్య పరిష్కారానికి ఏ ఏ మర్గాలను సూచించాలి.

9. 8 గిరిజన భాషలలో 1,2 తరగతుల విద్యార్థుల కోరకు వారి నమోదు, నిలకడ, మరియు గుణాత్మకతల కోసం ప్రచురించబడిన ద్విభాష అచ్చు పుస్తకముల ప్రభావము పరిమాణాత్మకముగా గణించబడాలి.

10. పట్టణం లో ఉంటూ బడికి వెళ్ళి చదువుకునే అవకాశము లేని పిల్లల నమోదు, నిలకడల కోసం ప్రవేశ పెట్టిన ఇంటి ముంగిట పాఠశాలల ప్రభావము.

11. హరిజన, గిరిజన మరియు వెనుకబడిన జాతుల పిల్లలను ఆకర్షించిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు బడి బయట గల ముసిలిమ్ బాలికలను ఎందుకు ఆకర్షించుటలేదు.

12. పాఠశాలలలో విద్యావాలంటీర్ల బోధన వల్ల విద్యార్థి గుణాత్మకత ప్రభావం.

13. సభ్యత్వ ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలల పని తీరు వాటిపై నాయకత్వ పాఠశాల ప్రభావము.

14. పాఠశాలల గ్రంధాలయ సౌకర్యాల సర్వే.

15. గణిత బోధనా పద్ధతులు

16. పాఠశాల విద్యార్థులు తీరిక సమయాలలో నిర్వహించే కృత్యాలు

17. 5 సంవత్సరాల వయస్సు గల బాల బాలికల అలవాట్లు

18. సాధారణ ఇంగ్లీషు చదివే అలవాటు

19.మాతృభాషలో తప్పులు లేకుండా ఖచ్చితమైన విరామ చిహ్నాలనుపయోగిస్తూ వ్రాయగలగటం

20. సాంఘిక శాస్త్రము నందు మ్యాపు లో ప్రదేశములను గుర్తించ లేక పోవటం

21. ప్రాధమిక పాఠశాల విద్యార్థులలో సమయ పాలన

22. 1,2 తరగతులలో కథ చెప్పటం జరగడం లేదు, పూర్వ ప్రాధమిక విద్యలో ఇది ఒక సమగ్రమైన భాగమైనప్పటికి. ఎందువల్ల?

23. ఇంటిపని/ నియోజనములు/ పాఠశాలలోని పరికల్పనలు

24. ఆరోగ్యము, పరిశుభ్రతలపై ఉపాధ్యాయునికి 1 వ తరగతి విద్యార్థులకు మధ్య సమగ్రమైన సమాచారము లోపించడం.

25. ఉపాధ్యాయుని బడి బయట కృత్యములు.

26. పాఠశాల నిర్వాహణలో సామాజిక ఒత్తిడులు.

ప్రయోగక్షేత్ర కార్యక్రమాలను పటిష్ట పరచడానికి సూచనలు

జిల్లా విద్యా శిక్షణా సంస్థలు ఏర్పాటయిన తొలి రోజులలో ప్రయోగక్షేత్ర కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు జరిగినట్లు అనేక సర్వేలు సూచిస్తున్నాయి. జిల్లా విద్యా శిక్షణా సంస్థలలో పూర్తి స్థాయిలో సిబ్బంది, ఇతర వనరులు అప్పుడు అందుబాటులో ఉండటమే ఇందుకు కారణంగా కనిపిస్తుంది. అయితే కాలక్రమంలో ప్రయోగక్షేత్ర కార్యక్రమాల ప్రాధాన్యత ఆశించిన స్థాయిలో లేనట్లు తెలుస్తుంది. విద్యా రంగంలోని ఇతర సంస్థలైన ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యా పథకం(APPEP),జిల్లా ప్రాథమిక విద్యా పథకం (DPEP)సర్వ శిక్షా అభియాన్(SSA/RUM)అప్పగిస్తున్న పరిశోధనా, మూల్యాంకన కార్యక్రమాలను మాత్రమే డైట్ చేపడుతూ వుంది. అందువల్ల జిల్లా విద్యా శిక్షణా సంస్థలను మరియు అధ్యాపకులను ప్రయోగక్షేత్ర కార్యక్రమాలలో చురుకుగా పాల్గోనేటట్లు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇందు కోసం ఈ క్రింది కార్యక్రమాలను సూచించడం జరిగింది.

1. ప్రయోగక్షేత్ర కార్యక్రమాలు వ్యక్తి గత ప్రేరణా కార్యక్రమాలుగా పరిగణించబడాలి.

2. సంస్థ ప్రధానాచార్యులు స్వయంగా ఒకటి లేదా రెండు ఉపయుక్తమైన అధ్యయనాలను చేపట్టడం ద్వారా ప్రయోగక్షేత్ర కార్యక్రమాలను నిర్వహించడానికి అవసరమైన ప్రేరణను సిబ్బందిలో కలిగించాలి.

3. పాఠశాల సముదాయ సమావేశాలకు డైట్ సిబ్బంది హాజరై, క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారానికి అవసరమైన పరిశోధనను చేపట్టాలి.

4. ప్రయోగ క్షేత్రం లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో, సంస్థ ప్రధానాచార్యులు సమావేశాన్ని ఏర్పాటు చేసి, సార్వత్రిక ప్రాథమిక విద్య సాధనలోని అవరోధాలను, సమస్యలను గుర్తించాలి.

5. జిల్లా విద్యా శిక్షణా సంస్థ పరిధిలో ఉపాధ్యాయుల కోరత ఉన్న స్థానిక పాఠశాలలకు తమ చాత్రోపాధ్యాయులను పంపి, తరగతులు నిర్వహించేలా చూడాలి.

6. ప్రయోగక్షేత్రంలోని ఉపాధ్యాయుల అవసరాల ఆధారంగా చర్చలు, సెమినార్ లు, ఉపన్యాసాలు ఏర్పాటు చేయాలి.

7. కార్యాత్మక పరిశోధన (Action Research) కోసం సమస్యలను గుర్తించడానికి ఉపాధ్యాయ సమావేశాలు(staff meetings) దోహద పడాలి.

8. డైట్ నిర్వహించదగిన మానిటరీ మరియు నాన్ మానిటర్ కార్యక్రమాల జాబితాను తయారు చేసుకోవాలి.

9. ఉపాధ్యాయుల క్షేత్ర స్థాయి సమస్యలను గుర్తించుటకు జిల్లా స్థాయి సమీక్షా సమావేశాలను డైట్ చక్కగా వినియోగించుకోవాలి.

10. ప్రయోగక్షేత్ర కార్యక్రమాల అమలు SCERT పర్యవేక్షిస్తూ, సూచనలిస్తూ, అవసరమైన విద్యా పరమైన , ఆర్థిక పరమైన సహకారం అందించాలి.

11. డైట్ యొక్క సంస్థాగత ప్రణాళికలో ప్రయోగక్షేత్ర కార్యక్రమాలను విధిగా పొందు పరచాలి.

12. ప్రయోగక్షేత్ర కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళికను రూపొందించడంలో, కార్యక్రమాలను ప్రసారం చేయడంలో DIET మరియు SCERT లోని విద్యా సాంకేతిక విభాగం ప్రధాన పాత్ర పోషించాలి.

13. స్థానికంగా అందుబాటులో ఉన్న సమర్థులైన మానవ వనరులను గుర్తించి, తద్వారా పరిశోధన, మూల్యాంకనము, కార్యాత్మక పరిశోధన, వినూత్న కార్యక్రమాలు తదితర అంశాల అమలులో డైట్ సిబ్బంది సాధికారత పెంచాలి.

14.ప్రయోగక్షేత్ర కార్యక్రమాలను ప్రోత్సహించిన సిబ్బందిని, ఉపాధ్యాయ దినోత్సవం నాడు సత్కరించాలి.

15.మూల్యాంకనము, కార్యాత్మక పరిశోధనలకు సంబంధించిన వివిధ పుస్తకాలతో డైట్ గ్రంధాలయాన్ని పటిష్టపరచాలి.

16. కథలు చెప్పడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నైతిక విద్యను అందించడమనేది ప్రయోగక్షేత్ర కార్యక్రమంలో ముఖ్యమైనదిగా భావించాలి.

17. డైట్ పరిసరాలలోని గ్రామాలను చాత్రోపాధ్యాయులు దత్తత చేసుకొని సార్వత్రిక నమోదుకు కృషి చేయాలి.

18. ప్రయోగక్షేత్ర కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయుటకు డైట్ లను పటిష్ట పరచాలి.

కడప

(06-2-08)

శ్రీ. ఎస్. కరీముల్లా బాష
ప్రిన్సిపాల్,డైట్,రాయచోటి,కడప

1. పరిశోధనాంశం :-

ప్రయోగక్షేత్రంలోని ఐదు మండల ప్రాధమికి పాఠశాలల పిల్లలు పాఠశాలలకు సక్రంగా రావడంలేదు.

లక్ష్యములుః-

1. రోజు వారీ కూలీల బిడ్డల్ను ఎంపిక చేయుత
2. రోజు వారీ కూలీల కుటుంబ విశ్లేషణ
3. ప్రైమరీ పాఠశాలల్లోని పరిస్థితులు, ఉపాధ్యాయుల వ్రాత
4. ఆయా పిల్లల రోజు వారీ అలవాట్లు దిన చర్యలు - పరిశీలన
5. ఆయా పిల్లల్లోని అనాసక్తత గూర్చి తెలిసికొనుట.

కాలపరిమితిః- 2 నెలలు

పద్ధతులుః-

1. పిల్లల అభివృద్ధి నివేదికలు (శక్తి సామర్థ్యాలు)
2. పిల్లలకు పరిశీలా పత్రములు

విషయ సమీకరణః- 20 రోజులు

విషయ విశ్లేషణః- 7 రోజులు

నివేదిక (రిపోర్టు) తయారీః- 4 రోజులు

ఖర్చు మొత్తం :-రూ.20,000/-

కడప

(06-2-08)

శ్రీ. ఎస్. కరీముల్లా బాష
ప్రిన్సిపాల్,డైట్,రాయచోటి,కడప

2. చర్యాత్మక పరిశోధనః-

శీర్షికః- ప్రయోగక్షేత్రంలోని మూడు మం డల ప్రాధమికి పాఠశాలల్లోని తరగతి 3 లో విద్యార్థుల వ్రాత నైపుణ్యాలు.

పరిధిః- గ్రామీణ ప్రాంత మూడు మండల ప్రాధమిక పాఠశాలలోని విద్యార్థుల వ్రాత

పద్ధతిః-వ్రాతలో పరోఫార్మెన్స్ పరీక్ష

విషయ సేకరణ కాలం ః- 25 రోజులు

లక్ష్యములుః-

1. అక్షరమాల, చిన్న ప్దాల వ్రాయుతలో నేర్పు
2. వ్రాతలోని లోపాలు సవరించుట
3. పూర్వ పాఠశాలలో (సిఇసి) పిల్లల వ్రాత, ఉపాధ్యాయుని వ్రాత
4. పిల్లల తల్లి దండ్రులు వారి వ్రాత పై శ్రద్ధ వహించడం

విషయ విశ్లేషణః- 7 రోజులు

నివేదిక తయారీః- 4 రోజులు

ఖర్చు మొత్తం ః- రూ.20,000/-

ప్రయోగక్షేతర పరిధిలో నిర్వహింపబడే కార్యక్రమాలు

పశ్చిమ గోదావరి జిల్లాః

వై.వి. చలం
సీనియర్ లెక్చరర్
డైట్- దూబచర్ల

చర్యాత్మక ప్రణాళికః1

ప్రయోగక్షేత్రముః డైట్ దగ్గరలోగల మందలము - 5 కి.ఁ పరిధిలోగల పాఠశాలలు.

సమస్యః- ఒకటవ తరగతి ద్యార్థుల గణిత స్థాయిపై 'క్లాప్స్ కార్యక్రమము యొక్క ప్రభావము'

కాల పరిధిః 30 దినములు

లక్ష్యములుః 1. ఒకతవ తరగతి ద్యార్థులు గణితములో సంఖ్యలను గుర్తించుట, వ్రాతపై వారి శక్తి సామర్థ్యాలను తెలుసుకొనుట.

2. ఒకటవ తరగతి ద్యార్థులు గణితములో'సంకలనము', 'వ్యవకలనము', చిత్రములను గీయుటపై, మౌఖిక సమస్యల సాధనపై నైపుణ్యములు తెలుసుకొనుట.

అమలు పరచుట/ స్థరించుటఃలు-

1. **క్షేత్ర పర్యటనఃలు** 15 రోజులు (ఫిబ్రవరి 20 నుండి మార్చి 5 వరకు 2008)

2. **నమునా ఎంపికఃలు** 15 పాఠశాలలు

3. **అనుసరించు పద్ధతిఃలు** నైపుణ్యాల వారీగా పరిశీలించుట

4. **పరికరాల తయారిఃలు** ఒక వారము (ఫిబ్రవరి 2008)

5. **సమాచార సేకరణఃలు** 15 రోజులు

6. **శ్లేషణఃలు** మార్చి రెండవ వారము 2008

7. **నివేదిక సమర్పణఃలు** రెండు వారములు (మార్చి 3,4 వారము 2008)

8. **సహాయక బృందముఃలు** 2 ఉపన్యాసకులు

9. **వ్యయ అంచనాఃలు** 6000/- ఆరువేలు

ప్రయోగక్షేత్ర పరిధిలో నిర్వహింపబడే కార్యక్రమాలుః-

పశ్చిమ గోదావరి జిల్లాః

వై.వి. చలం
సీనియర్ లెక్చరర్
డైట్- దూబచర్ల

చర్యాత్మక ప్రణాళికః2

ప్రయోగక్షేతాముః 'డైట్' దగ్గరలో గల మండలము- 5 కి.ం పరిధిలో గల పాఠశాలలు

సమస్యః- పాఠశాల అభివృద్ధి కార్యక్రమములో' సమాజము' యొక్క భాగస్వామ్యముపై అధ్యయనము.

కాల పరిధిః 30 దినములు

లక్ష్యములుః

1. సమాజము పాఠశాలకు కలుగ చేసిన భౌతిక, ఆర్థిక వనరులను తెలుసుకొనుట
2. మధ్యాహ్న భోజన కార్యక్రమములో ' సమాజము' కలుగ చేసిన సహాయ సహకారములను గూర్చి తెలుసుకొనుట.
3. చదువు 'మధ్యలో మానివేసిన వారు' 'బడి బయట కలవారిని' పాఠశాలకు వచ్చేటట్లు చేయడం లో సమాజము యొక్క సహాయ సహకారములను గూర్చి తెలుసుకొనుట.
4. వయోజన ద్యా కార్యక్రములో సమాజము యొక్క పాత్రను తెలుసుకొనుట.

అమలు పరచుట/ స్థరించుటఃలు-

1. **క్షేత్ర పర్యటనఃలు** 15 రోజులు. (15 ఫిబ్రవరి నుండి 29 ఫిబ్రవరి వరకు 2008)
2. **నమునా ఎంపికఃలు** 10 పాఠశాలలు
3. **అనుసరించు పద్ధతి ఃలు** పరిశీలన, రిజిష్టర్లు మరుయు డాక్యుమెంట్లు శ్లేషణ
4. **పరికరాల తయారిఃలు** ఒక వారము (ఫిబ్రవరి 2వ వారము 2008)
5. **సమాచారసేకరణఃలు** 10 రోజులు, (ఫిబ్రవరి 3, 4 వారము 2008)
6. **శ్లేషణఃలు** ఒక వారము (మార్చి మొదటి వారము 2008)
7. **నివేధిక సమర్పణఃలు** 2 వారము (మార్చి 2,3 వారము 2008)
8. **సహయక బృందముఃలు** 2 ఉపన్యాసకులు
9. **వ్యయఅంచనాఃలు** రూ.4000/-

అనంతపురం జిల్లా

చర్యాత్మక పరిశోధన

ప్రయోగ క్షేత్రము: బుక్కపట్నం, కొత్త చెరువు, పుట్టపర్తి మండలాలు.

శీర్షిక: పిల్లల హాజరు మరియు పిల్లల నిష్పాదనపై సహపాఠ్యాంశ కార్యకలాపాల ప్రభావం

పరిశోధకుని పేరు:

1. డిఆర్. జి. సాయిప్రసాద్ లెక్చరర్
2. కె. ఆర్. సుబ్బారావ్ లెక్చరర్
3. ఎస్. రామ క్రిష్ణ లెక్చరర్
4. అయిదు మంది చాత్రోపాధ్యాయులు

కాలపరి ఎతి: 35 రోజులు

పరిశోధనా లక్ష్యాలు:-

1. పిల్లల హాజరు పై ఆటలు, కళాత్మక కృత్యాలు, వ్యాయామ కృత్యాల ప్రభావాన్ని తెలుసుకోవడం.

2. పిల్లల నిష్పాదనపై సహపాఠ్య కార్యకలాపాల ప్రభావాన్ని తెలుసుకోవడం

3. పాఠశాల కరికులమ్ లో సహపాఠ్యాంశాలను ప్రాముఖ్యత పై సలహానివ్వడం.

పరికల్పన:

1. సహపాఠ్యాంశాల వల్ల పిల్లల హాజరులో గణనీయమైన మార్పు వస్తుంది.

2. సహపాఠ్యాంశాల వల్ల పిల్లల నిష్పాదనపై మార్పు వస్తుంది.

పరిశోధన అమలుః

(ప్రతిచయనము/నమూనా) బుక్క పట్నం మండలంలో 10 పాఠశాలలు.

పద్ధతిః-

1. తెలుగు, గణితం, పరిసరాల జ్ఞానం లో పూర్వ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని తయారు చేసి, అమలుచేయడం

2. పిల్లల హాజరు వరాలను సేకరించడం

3. ఆటలు, కళాత్మక కృత్యాలు, వ్యాయామం కృత్యాలను నిర్ణయించడం (పాఠశాలలో అమలు చేయవలసిన).

4. చాత్రోపాధ్యాయులకు సహపాఠ్యాంశ

5. పాఠశాలల్లో చాత్రోపాధ్యాయులతో సహపాఠ్య కార్యక్రమాలను అమలు చేయడం

6. హాజరు వరాలను సేకరించడం(పరిశోధన తర్వాత)

7. అంత్య పరీక్ష ప్రశ్నా పత్రాన్ని సిద్ధంచేసి , పరీక్ష నిర్వహించడం.

8. శ్లేషణఃు 8 రోజులు

9. నివేదిక తయారీఃు 7 రోజులు

బడ్జెట్ ఃు

1. పూర్వ పరీక్ష, అంత్య పరీక్ష ప్రశ్నా పత్రాల తయారీ	ఃు2000 రూ
2. క్షేత్ర సందర్శన (TA/DA)	ఃు 6000 రూ
3. శ్లేషణ	ఃు 2000 రూ
4. నివేదిక తయారీ	ఃు2000 రూ
5. స్టేషనరీ, ఇతరములు	ఃు 2000 రూ
మొత్తం	**ఃు 14000 రూ**

అనంతపురం జిల్లా

చర్యాత్మక పరిశోధన

ప్రయోగ క్షేత్రము: బుక్కపట్నం, కొత్త చెరువు, పుట్టపర్తి మండలాలు.

శీర్షిక:పిల్లల నిష్పాదనపై స్వీయ అభ్యసన సామాగ్రి ప్రభావముపై అధ్యయనం

పరిశోధకుని పేరు:

1. కె. మునెయ్య ప్రిన్సిపాల్
2. కె. ఆర్. హనుమంతు, లెక్చరర్
3. జి. సాయి ప్రసాద్ లెక్చరర్
4. నలుగురు చాత్రోపాధ్యాయులు

కాలపరి ితి: 45 రోజులు

పరిశోధనా లక్ష్యాలు:-

1. స్వీయ అభ్యసన సామాగ్రి నియోగం వల్ల పిల్లల ప్రగతిలో మార్పును పోల్చడం.
2. స్వీయ అభ్యసన సామాగ్రి నియోగం ద్వారా పిల్లల హాజరులో ప్రగతిని గమనించడం.
3. తరగతి గదిలో 'కృత్యాల' ప్రభావమ వల్ల పిల్లల చురుకుదనాన్ని అధ్యయనం చేయడం

పరిశోధన పరి ితులు: 1. ఈ అధ్యయనం 'గణితం' కు మాత్రమే పరి ితం

2. ఈ అధ్యయనం కేవలం 15 పాఠశాలలకు మాత్రమే పరి ితం.
3. అధ్యయనం కేవలం 3వ తరగతి కి మాత్రమే పరి ితం
4. 15 పాఠశాలల్లోని పిల్లలందరినీ పరీక్షించడం జరుగుతుంది.

5. బుక్క పట్నం, కొత్త చెరువు, పుట్టపర్తి మండలాల్లో, ప్రతి మండలంలోను 5 పాఠశాలలు తీసుకోవడం జరుగు తుంది.

పరికల్పనః 1. స్వీయ అభ్యసన సామాగ్రి వల్ల పిల్లల ప్రగతిలో గణనీయమైన మార్పు వస్తుంది.

2. స్వీయ అభ్యసన సామాగ్రి వల్ల పిల్లల హాజరు లో కూడా గణనీయమైన మార్పు వస్తుంది.

పరిశోధన - అమలుః

1. నమూనాః (sample) బుక్క పట్నం, కొత్త చెరువు, పుట్టపరి మండలాల్లో 15 ప్రాథ ఎక పాఠశాలలు

- ప్రతి మండలంలోను 5 పాఠశాలలు.

2. పద్ధతిః

1. 3వ తరగతి గణితంలో ఎంపిక చేసిన శీర్షికకు పూర్వ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని సిద్ధం చేయడం

2. పూర్వ పరీక్షను అమలు చేయడం

3. నిర్ణ యించిన శీర్షికకు స్వీయ అభ్యసన సామాగ్రిని సిద్ధం చేయడం

4. స్వీయ అభ్యసన సామాగ్రినుపయోగించి బోధన చేపట్టడం

5. అంత్య పరీక్ష ప్రశ్నా పత్రాన్ని సిద్ధం చేసి, అమలు చేయడం

6. ఫలితాలను శ్లేషించడం.

3. శ్లేషణః 8 రోజులు

4. నివేదిక తయారీః 7 రోజులు

బడ్జెట్ :

1. పూర్వ పరీక్ష, అంత్య పరీక్ష ప్రశ్నా పత్రాల తయారీ	: 2000 రూ
2. క్షేత్ర సందర్శన (TA/DA)	: 5000 రూ
3. శ్లేషణ	: 2000 రూ
4. నివేదిక తయారీ	:2000 రూ
